

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్





నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

గురువారం, మే 7, 2026

పేజీలు : 4


## వాణిజ్య పంటల వైపు

# రైతులు మళ్లాలి

- పామాయిల్, పప్పు దినుసులతో అధిక లాభాలు సాధ్యం: డా. జి. చిన్నా రెడ్డి
- సాయిల్ హెల్త్ కార్డులకు దరఖాస్తు చేయండి : కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మే 6 (ప్రజాజ్యోతి):** దేశంలో పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో జిల్లా ఉద్యానవనాలు, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పంటల మార్పిడి అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆయిల్ గింజలు, పప్పు దినుసుల ఉత్పత్తి తక్కువగా ఉండటంతో విదేశాలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. దీనివల్ల విదేశీ మారక నిల్వలు ఖర్చవుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు పామాయిల్, పప్పు దినుసులు,

## కేంద్ర పథకాలను...

# అడ్డుకుంటున్న కాంగ్రెస్

- ఈనెల 10న బీజేపీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



నాగర్ కర్నూల్ మే 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) కేంద్ర పథకాలను ప్రజల్లోకి వెళ్లకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర కార్యవర్గబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గువ్వల బాలరాజ్ ఆరోపించారు. బుధవారం మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ రాష్ట్ర నాయకులు అమర్నాథ్, సోలాంకి శ్రీనివాస్ నాయక్ వారు మాట్లాడుతూభారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించ తలపెట్టిన చలో పరేడ్ గ్రౌండ్స్ భారీ బహిరంగ సభను అత్యంత వైభవంగా, విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

?ఈ సందర్భంగా తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చే దిశగా బీజేపీ అడుగులు వేస్తోందని, ఈ సభ ద్వారా పార్టీ బలాన్ని చాటిచెప్పాలని ఆయన కార్యకర్తలను కోరారు. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

## రైతును రాజు చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం

- రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలి
- రైతుల ఖాతాల్లో చెల్లింపులు త్వరితగతిన జమ చేయాలి -ఎంపీ డాక్టర్ మల్లు రవి,
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ మే 6( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి నిలుస్తూ, తెలంగాణ రాష్ట్రంలోని రైతన్నలను రాజు చేయడమే ఏకైక లక్ష్యం అని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండి మార్కెట్ యార్డ్‌లో వరి, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మార్కెట్ యార్డ్‌లో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను దగ్గరగా పరిశీలించి, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, గన్ని బ్యాగుల సేకరణ, తూకం తదితర అంశాలపై రైతులు, అధికారులతో ఆరా తీశారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**గద్వాల మే 06 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



# వాణిజ్య పంటల వైపు రైతులు మళ్లాలి

కూరగాయల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. పామాయిల్ పంట అధికంగా ఆయిల్ ఇస్తూ, దీర్ఘకాలికంగా లాభదాయకమని చెప్పారు. ప్రభుత్వం పామాయిల్ సాగుకు మొక్కల సబ్సిడీ, ఎరువులు, డ్రిప్ సదుపాయం, గుంతల తవ్వకం, అంతర్ పంటల సాగుకు నాలుగేళ్లపాటు ప్రోత్సాహకాలు అందిస్తున్నదన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రైతులు భూమి సారాన్ని కాపాడుకునేలా పంటల మార్పిడి చేయాలని సూచించారు. ప్రతి రైతు సాయిల్ హెల్త్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని, రైతు ఉత్పత్తిదారుల సంస్థల్లో సభ్యత్వం తీసుకోవాలని చెప్పారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డు పొందడం, సహకార సంఘాల్లో చేరడం ద్వారా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవచ్చునన్నారు. పామాయిల్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు ప్రత్యేకంగా అవగాహన పర్యటనలు నిర్వహిస్తామని కలెక్టర్



తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, నోడల్ అధికారి ప్రసాద్ రావు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయ్ భాస్కర్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం





తిమ్మసానిపల్లి గ్రామానికి చెందిన రైతులు రాముతో ఎంపీ ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి రైతు తన పొలంలో ఇంత మొక్కజొన్న పంట పండించారు ఎంత దిగుబడి వచ్చింది కొనుగోలు ప్రక్రియ ఎలా జరిగింది అనే అంశంపై రైతుతో ప్రత్యక్షంగా ఆరా తీశారు. ధాన్యం తూకం, తేమ శాతం కొలతలు, రికార్డు నమోదు విధానం వంటి అంశాలను సవివరంగా పరిశీలించారు.

కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని మార్క్ ఫైడ్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.

రైతులకు రైతు ప్రజా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ఎం ఎస్ పి పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని ఆయన తెలిపారు. రైతులు తమ పంటను మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చిన వెంటనే టోకెన్ల ఆధారంగా నమోదు చేసి, ఆలస్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అనవసరమైన వేచిచూపులు లేకుండా పారదర్శకంగావ్యవహరించాలని ఎంపీ స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎంపీ సందర్భంగా కోరారు.

అదేవిధంగా, కొనుగోలు అనంతరం రైతుల బ్యాంక్ ఖాతాల్లో చెల్లింపులు త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్..మాట్లాడుతూ.మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా చేసేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ వెల్లడించారు.గన్ని సంచుల కొరతను తీర్చే విధంగా నేరుగా రైతుల నుండే గన్ని సంచులు తీసుకొని గని సంచులకు అవసరమైన రేటు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.మార్కెట్ యార్డ్ పరిధిలో త్రాగునీరు, నీడ, విశ్రాంతి కోసం షెడ్లు, నిల్వ గోదాములు, రవాణా సౌకర్యాలు వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.

కొనుగోలు ప్రక్రియలు చేపట్టాల్సిన అంశాలను కలెక్టర్ అధికారులను స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఈ సందర్భంలో రైతులు తమ సమస్యలను తెలియజేస్తూ తక్షణ పరిష్కారం కోరగా, సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు.

రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి నేరుగా తీసుకురావాలని ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను కలెక్టర్ ఈ సందర్భంగా రైతులకు తెలిపారు.నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ....,

కొనుగోలు ప్రక్రియలో మధ్యవర్తుల జోక్యం లేకుండా పూర్తిగా పారదర్శక విధానంలో వ్యవహరించాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. రైతులకు అనుకూల వాతావరణంలో, వేగవంతమైన, నిష్పాక్షికమైన కొనుగోలు ప్రక్రియను అమలు చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ విధంగానే క్షేత్రస్థాయి లో అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని, రైతులకు నష్టం కలిగించే ఏ విషయంపై ఉపేక్షించమని అధికారులకు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియలు నిర్వహించాలని ఆయన కోరారు. రైతులు పలు సమస్యలను తీసుకురాగా వాటిని వెంటనేపరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే సిబ్బందిని పెంచుకొని రైతుల సమస్యలను పరిష్కరించాలని వారు అధికారులకు ఆదేశించారు.

వారి వెంట మార్క్ ఫెడ్, పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు



## కేంద్ర పథకాలను...
# అడ్డుకుంటున్న కాంగ్రెస్

?ప్రభుత్వ వైఫల్యాలను రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు, ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సభలో గళం విప్పనున్నట్లు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ స్పష్టం చేశారు.

?కార్యకర్తల సన్నద్ధత విజయవంతం కోసం

నియోజకవర్గ స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ భవిష్యత్తు మార్పబోయే ఈ బహిరంగ సభ ఒక చారిత్రాత్మక ఘట్టం కాబోతోంది. అచ్చంపేట గడ్డ మీద నుండి మన గొంతుకను బలంగా వినిపించాలి వారు కోరారు. మీడియా సమావేశంలో స్థానిక బీజేపీ నాయకులు, రేనయ్య, మంగ్య నాయక్ ముఖ్య కార్యకర్తలు మరియు అనుబంధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

నెలవారీ సాధారణ తనిఖీలో భాగంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఈవీఎంలు,బ్యాలెట్ యంత్రాల భద్రతపై అన్ని జాగ్రత్తలు పాటించాలని సంబంధిత అధికారులకు,సిబ్బందికి సూచించారు.సందర్శనలో భాగంగా తనిఖీ రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేశారు.ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు మంజుల,సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయ్‌ను చూసి కేటీఆర్ నేర్చుకోవాలి
### :విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, మే 6 (ప్రజా జ్యోతి బ్యూరో): సీఎల్పీ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కేటీఆర్ వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. కేసీఆర్ కేటీఆర్‌కు అనుచిత భాష వాడటం నేర్పించారని విమర్శించారు. ఇటీవల గెలిచిన విజయ్‌ను చూసి కేటీఆర్ నేర్చుకోవాలని సూచించారు. రైతు సంగ్రామ సభ పేరుతో నిర్వహించిన సమావేశంలో రైతుల సమస్యలపై మాట్లాడకుండా సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడానికే పరిమితమయ్యారని ఆరోపించారు. ప్రాంతీయ పార్టీలు ఎక్కువకాలం అరాచకాలకు పాల్పడితే కాలగర్భంలో కలిసిపోయాయని, సిద్ధాంతాలతో నడిచే పార్టీలకే ప్రజలు మద్దతు ఇస్తారని అన్నారు. వారసత్వ రాజకీయాలు ఎప్పటికీ నిలవవని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు చెప్పే మాటలను తెలంగాణ ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పిన ఆయన, 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ ద్వారా 25 లక్షల 35 వేల మంది రైతులకు లాభం చేకూర్చామని తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా రైతన్నలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు. ప్రస్తుతం నెలకు 5,200 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, గత ప్రభుత్వంలో అది కేవలం 2,500 కోట్లకే పరిమితమైందని విమర్శించారు. రైతు కూలీలకు 3,000 కోట్లకు పైగా బోనస్ అందించామని తెలిపారు.గతంలో లక్ష రూపాయల రుణమాఫీని విడతల వారీగా విడుదల చేసి రైతులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. ఎన్ని సార్లు అబద్ధాలు చెప్పినా అవి నిజం కావని కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇలాగే విమర్శలు కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో సిరిసిల్లలో ఎమ్మెల్యేగా గెలవలేరని హెచ్చరించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపట్టామని, స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించామని తెలిపారు. ఫ్రీ బస్సు పథకం వల్ల మారుమూల గ్రామాల మహిళలు ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థినులు భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన అన్వేష, ఆదిలాబాద్‌కు చెందిన ప్రగతి మంచి మార్కులు సాధించడానికి ఈ పథకం ఉపయోగపడిందని పేర్కొన్నారు.

కేటీఆర్ తనకంటే జూనియర్ అయిన విజయ్‌ను చూసి నేర్చుకోవాలని మరోసారి సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.



## వడ్డేపల్లి మండలంలో టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థినులకు సన్మానం

**వడ్డేపల్లి మే 06(ప్రజా జ్యోతి):**
బుధవారం తనగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థినులు పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు.వడ్డేపల్లి మండల తెలుగు మీడియంలో 538 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన వెంకటాపురం రాజు కుమార్తె విజయలక్ష్మి,519 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిన పిట్టల జనార్దన్ కుమార్తె చాముండేశ్వరి,516 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచిన బోయ శ్రీను కుమార్తె శ్రీలక్ష్మిని బీఆర్ఎస్వి పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షుడు గడ్డం భరత్ బాబు మరియు గ్రామ యువ నాయకులు సన్మానించారు.ఈ సందర్భంగా గడ్డం భరత్ బాబు మాట్లాడుతూ,పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమని,ఇలాగే పై చదువుల్లో కూడా మెరుగైన ఫలితాలు సాధిస్తూ తమ లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు సుధాకర్,గౌడ్,హరికృష్ణ,పరమేష్,ఆంజనేయులు,మహేష్,తిమ్మప్ప



నాయుడు,చైతన్య,కిష్టాపురం గ్రామ ఉపసర్పంచ్ రవి,బాలు,గ్రామస్థులు దొడ్ల రాముడు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు

**వంగూరు మే 6 ( ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలో బుధవారం రైతు వేదిక నందు ప్రజా పాలన ప్రగతి -ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో రైతు వారోత్సవాల లో భాగంగా ' బ్యాంకు రుణాలపై' అవగాహన మరియు ' రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు 'కార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం చెందిన శాస్త్రవేత్త కడ సిద్ధప్ప మరియు జీ పార్వతి వంగూర్ గ్రామ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ 6 అంశాలపైన రైతులకు సాగుకు ముందు అవగాహన కల్పించారు అందులో ముఖ్యంగా యూరియా వాడకం తగ్గించాలి ,నేలను సంరక్షించాలి అదేవిధంగా నాణ్యమైన విత్తనాలను అలాగే మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలను వాడాలి. సేంద్రియ వ్యవసాయం పైన అవగాహన, మరియు పంట మార్పిడి సుస్థిర వ్యవసాయం సాగునీటి ఆదా చేయడం భవిష్యత్తరాలకు మేలు. అవసరం మేరకు రసాయనిక ఎరువులు వాడకం ,మరియు పంట మార్పిడి పై అవగాహన కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో రైతులు అడిగిన సందేహాలకు శాస్త్రవేత్తలు సమాధానాలు




తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని , వెటర్నరీ డాక్టర్ వై మల్లేష్ , వంగూరు గ్రామ సర్పంచ్ పురుగుల యాదయ్య, వెలమల్లపల్లి గ్రామ సర్పంచ్ రామస్వామి ,ఐ.ఓబి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ లింగయ్య ,ఏఈఓ కే శ్రావణి , ప్రజాప్రతినిధులు, మండలంలోని రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

### - డిసిసి చీఫ్ శివసేన రెడ్డి ఆదేశం
### - కలెక్టర్‌తో మాట్లాడి సమస్యల పరిష్కారం

**వనపర్తి, మే 6 (ప్రజాజ్యోతి):**
కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలోని ఐకెపి సెంటర్‌ను రైతుల ఆహ్వానం మేరకు ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణను పరిశీలించి, రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఐకెపి, మెప్మా ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. దళారులు తరువు పేరుతో రైతులను మోసం చేస్తున్నారని రైతులు తెలియజేయడంతో వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను వివరించారు. ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తోందని, చిన్నచిన్న లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని అధికారులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని



తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, టెంట్లు, తేమ శాతం కొలిచే పరికరాలు అందుబాటులో ఉంచాలని, వర్షం వస్తే ధాన్యం తడవకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుష్పలత శివకుమార్, ఉపసర్పంచ్ పోలికమ్మ, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పుల్గర్ చర్లలో భూముల కబ్జాలు బహిర్గతం.


### -రోడ్లు, స్మశాన వాటికలూ ఆక్రమణల బారిన
### - గ్రామస్తుల ఆగ్రహం



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో అక్రమ కబ్జాలు విస్తరిస్తున్నాయి. గ్రామంలోని ప్రధాన రహదారులను సైతం ఆక్రమించి పెంటకుప్పలు, తాత్కాలిక గ్రాస్తులు వేసుకోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకే చోట కాకుండా గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. ఇంకా తీవ్రమైన విషయం ఏమిటంటే, గ్రామ స్మశాన వాటిక స్థలాలను కూడా వదిలిపెట్టకుండా కొందరు వ్యక్తులు పెంటకుప్పల కోసం కబ్జా చేయడం. దీనివల్ల గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ప్రధాన రహదారిలోని ప్రమాదకర మలుపు వద్ద ఉన్న చెట్లతో నిండిన స్థలాన్ని కూడా ఆక్రమించడంతో, రాకపోకలకు అంతరాయం కలిగి ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. ఈ అక్రమ కబ్జాల వల్ల గ్రామంలో రహదారి వెడల్పు తగ్గిపోవడం, పరిశుభ్రత సమస్యలు తలెత్తడం, అత్యవసర సేవలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి కబ్జా గురైన భూములపై సమగ్ర సర్వే నిర్వహించి, ఆక్రమణలను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకుని గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని పుల్గర్ చర్ల వాసులు కోరుతున్నారు.

### వివాహాలు, శుభకార్యాల్లో కాంగ్రెస్ నాయకుల సందడి

**అడ్డాకుల, మే 6 (ప్రజా జ్యోతి ):**
దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండల పరిధిలోని ముత్యాలంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, సుజాతల కుమార్తె దీపిక – – వినయ్ ల వివాహానికి నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే కందూర్ గ్రామానికి చెందిన ఎరుకలి రాములు కుమారుడు పవన్ కుమార్ -- చందనల వివాహానికి కూడా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కందూర్ అనుబంధ గ్రామమైన చౌడాయపల్లిలో కాంగ్రెస్ నాయకులు సుదాకర్ రెడ్డి మనవడి డోలారోహణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో అడ్డాకుల మండల కాంగ్రెస్ నాయకులు విజమోహన్ రెడ్డి, కుంబరి రాములు, మండల అధ్యక్షులు శ్రీహరి, క్యాసని శ్రీనివాసులు పాల్గొన్నారు.



## గండీడ్ పిఎసిఎస్ చైర్మన్‌గా గిరిమోని లక్ష్మీనారాయణ చార్జ్ స్వీకారం

గండీడ్, మే 6(ప్రజా జ్యోతి) : గండీడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (గ్రాజూ) చైర్మన్‌గా గిరిమోని లక్ష్మీనారాయణ బుధవారం డీసీఓ ఆదేశాల మేరకు అధికారికంగా చార్జ్ స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు సంబంధించి జారీ చేసిన డీసీఓ =ఎ వీశీ.400/2025-జ1 ప్రకారం ఈ బాధ్యతలు అప్పగించబడినట్లు తెలిపారు.



ఈ సందర్భంగా చైర్మన్ గిరిమోని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, తాను గతంలో కూడా దాదాపు రెండు సంవత్సరాల పాటు సహకార సంఘం చైర్మన్‌గా పనిచేసిన అనుభవం ఉందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకార సంఘం ద్వారా అన్ని సేవలను అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సహకారం అందిస్తూ, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో ఆశన్నతో పాటు సంఘం సిబ్బంది పాల్గొన్నారు.
7

# హైదరాబాద్‌లో మే 10న ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలి

## డాక్టర్ వెన్న ఈశ్వరప్ప పిలుపు

**గండీడ్ మే 6 (ప్రజా జ్యోతి)**

పరిగి నియోజకవర్గం,ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారతదేశ ప్రజల అభివృద్ధి, దేశ భద్రత, పేదల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు హాజరవుతున్న సందర్భంగా పరిగి నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరప్ప పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రాజకీయాల్లో నరేంద్ర మోదీ నాయకత్వం ఒక సరికొత్త మార్పుకు నాంది పలికిందన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన మోదీ దేశ ప్రధాని స్థాయికి ఎదిగి ప్రపంచ దేశాల్లో భారత గౌరవాన్ని మరింత పెంచారని తెలిపారు. రైతులు, యువత, మహిళలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.



భారతీయ జనతా పార్టీ దేశభక్తి, అభివృద్ధి, పారదర్శక పాలనకు ప్రతీకగా నిలిచిందని, తెలంగాణలో కూడా బీజేపీ రోజురోజుకూ ప్రజాదరణ పొందుతోందన్నారు. అవినీతి రహిత పాలన, కుటుంబ రాజకీయాలకు ముగింపు పలకగల శక్తి కేవలం బీజేపీకే ఉందని ఆయన స్పష్టం చేశారు.

మే 10న హైదరాబాద్‌లో జరిగే మోదీ సభ తెలంగాణ రాజకీయాల్లో చారిత్రాత్మక మలుపు కానుందని, ప్రతి బూత్ స్థాయి కార్యకర్త నుంచి పార్టీ అభిమానుల వరకు అందరూ భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని డాక్టర్ వెన్న ఈశ్వరప్ప కోరారు. ఈ సభతో తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతుందని, రానున్న రోజుల్లో కమలం జెండా రాష్ట్రవ్యాప్తంగా రెపరెపలాడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పాన్ షాపులపై పోలీసుల కఠిన హెచ్చరికలు

**- నిషేధిత పదార్థాల విక్రయంపై కట్టడి**

**- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**మహబూబ్‌నగర్, మే 6 (ప్రజా జ్యోతి బ్యూరో):**

మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాన్ షాపులలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు లేకుండా పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య పాన్ షాపు యజమానులతో సమావేశం నిర్వహించి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా షాపుల్లో గుట్కా, గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాలు లేదా ఇతర చట్టవిరుద్ధ వస్తువులు విక్రయించరాదని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయాల ప్రకారం మాత్రమే షాపులను నిర్వహించాలనీ, రాత్రివేళల్లో లేట్‌గా తెరిచి ఉంచరాదని సూచించారు.అదేవిధంగా పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో పాన్ షాపులు నడపడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల




లోపు ఉన్న బాలబాలికలకు టొబాకో ఉత్పత్తులు అమ్మకూడదని కఠినంగా ఆదేశించారు.ఈ నిబంధనలను ఉల్లంఘించిన యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఇన్స్పెక్టర్ అప్పయ్య హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం మరియు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు రాజీ పడబోరని స్పష్టం చేశారు.

# మహిళా శక్తితోనే సమాజ అభివృద్ధి సాధ్యం

**-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**- నైపుణ్య శిక్షణతో స్వయం ఉపాధికి మార్గం**

**-- 400 మందికి స్టడీ మెటీరియల్ పంపిణీ**

మహబూబ్‌నగర్, మే 6 (ప్రజా జ్యోతి బ్యూరో): మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితేనే సమాజం సమగ్ర అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని బీకే రెడ్డి కాలనీలో ఉన్న మహబూబ్‌నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో నిర్వహించిన 5వ బ్యాచ్ నైపుణ్య శిక్షణ స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందుతున్న మహిళలకు మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ శిక్షణా కేంద్రం రాష్ట్రంలో ఒక ప్రధాన కేంద్రంగా ఎదగడంలో నిర్వాహకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సమిష్టి కృషి ఎంతో ముఖ్యమని అభినందించారు. మహిళలు స్వయం సమృద్ధిగా నిలబడితే కుటుంబం బలపడుతుందని, దాంతో సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ప్రస్తుతం దేశం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న నేపథ్యంలో మహిళల పాత్ర కీలకమని చెప్పారు. ఈ బ్యాచ్‌లో సుమారు 400 మంది మహిళలు---గృహిణులు, విద్యార్థులు---వివిధ కోర్సుల్లో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ఎంఎస్ ఆఫీస్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి కోర్సుల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని వివరించారు. కంప్యూటర్, లాంగ్వేజ్, డిజిటల్ స్కిల్స్, అకౌంటింగ్ (డీసీఏ, టాలీ) వంటి కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ప్రాథమిక శిక్షణ అనంతరం అడ్వాన్స్ కోర్సులకు కూడా అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్రత్యేకంగా చిన్నపిల్లలు ఉన్న గృహిణుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం ఈ కేంద్ర ప్రత్యేకతగా నిలిచిందన్నారు. ఇప్పటివరకు ఐదు బ్యాచ్‌ల ద్వారా దాదాపు 2,000 మంది మహిళలు శిక్షణ పొందగా, వారిలో చాలా మంది స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారని తెలిపారు. మహిళలు తమపై నమ్మకం పెంచుకుని ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం కావాలని సూచించారు. త్వరలోనే వీరన్నపేట ప్రాంతంలో మరో శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రాబోయే 2--3 నెలల్లో నిర్మాణం పూర్తి చేసి అక్కడ కూడా శిక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఇంచార్జి నిజలింగప్ప, సెట్విన్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కార్పొరేట్ కాలేజీలపై కట్టుదిట్టమైన నిఘా

**నిబంధనలు తప్పనిసరి -- మే 11లోగా వివరాలు సమర్పించాలి**

**మహబూబ్‌నగర్, మే 6 (ప్రజా జ్యోతి బ్యూరో):**

జిల్లాలో కార్పొరేట్ కాలేజీల నిర్వహణపై అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన నిఘా పెట్టింది. నిబంధనల ప్రకారం విద్యాసంస్థలు పనిచేయాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కార్పొరేట్ కాలేజీలు అనుసరించాల్సిన పలు నిబంధనలను స్పష్టంగా పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలు, ఫ్యాకల్టీ అర్హతలు, హాస్టల్ సదుపాయాలు, భద్రతా చర్యలు వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని ఆదేశించారు.

ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఐఐటీ, జేఈఈ, ఏఐఈఈఈ, ఈఏఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్న కాలేజీలు ప్రత్యేకంగా నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా, సక్రమమైన విద్యా వాతావరణాన్ని కల్పించడం కాలేజీల బాధ్యతగా పేర్కొన్నారు. అన్ని కార్పొరేట్ జూనియర్ కాలేజీలు తమకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలని, ఇందుకు చివరి గడువుగా మే 11, 2026ను నిర్ణయించారు. గడువు లోపు వివరాలు సమర్పించని కాలేజీలపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.

విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు అనుగుణంగా ప్రతి విద్యాసంస్థ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు.

# బంగారు దుకాణాలకు కట్టుదిట్టమైన భద్రత అవసరం...

## ఎస్పీ డి.జానకి హెచ్చరిక

**మహబూబ్‌నగర్, మే 6 (ప్రజాజ్యోతి):**

మహబూబ్‌నగర్ పట్టణంలోని విరాట్ విశ్వకర్మ సహకార సంఘం కార్యాలయంలో బులియన్ మార్కెట్, స్వర్ణకారుల సంఘం సభ్యులతో కలిసి బంగారు దుకాణాల యజమానులు, స్వర్ణకారులకు జిల్లా ఎస్పీ డి.జానకి భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంగారు దుకాణాల్లో సీసీ కెమెరాలు, నైట్ విజన్ పరికరాలు, అలారం సిస్టమ్స్ వంటి ఆధునిక భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. షాపుల ఎంట్రీ–ఎగ్జిట్ పాయింట్లు పూర్తిగా కవరయ్యేలా పర్యవేక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, ఫుటేజ్‌ను నిర్దిష్ట కాలం వరకు భద్రపరచాలని తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తూ, ఫేక్ కాల్స్, అనుమానాస్పద లింకులు, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రోడ్డు భద్రతపై కూడా దృష్టి పెట్టాలని, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు. ప్రజా భద్రతే మా ధ్యేయం నినాదంతో పోలీసులతో ప్రజలు సమన్వయం కలిగి పనిచేయాలని ఎస్పీ డి.జానకి కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

